www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
మంగళవారం | 15 | ఏప్రిల్ | 2025
పేజీలు 8

## మరణంలోనూ వీడని బంధం..!



-భార్య చనిపోయిన గంట వ్యవధిలోనే భర్త మృతి
-రామచంద్రాపురంలో అలుముకున్న విషాదఛాయలు

2 లో

- ప్రత్యర్థుల్లో భయాందోళన
- ప్రశాంత ఖమ్మంలో అలజడి సృష్టిస్తున్న ఘటనలు

# పెరుగుతున్న సుఫారి సంస్కృతి..!





ప్రశాంతతకు నిలయమైన ఖమ్మంలో ప్రత్యర్థులను హతమార్చేందుకు వచ్చిన సుఫారి సంస్కృతి ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. రెండేళ్ల వ్యవధిలో ఇటువంటి ఘటనలు బయటపడి సంచలనం సృష్టిస్తున్నాయి. రెండు రోజుల క్రితం ముదిగొండ మండలం సువర్ణపురంలో తన ప్రియురాలి భర్తను హతమార్చేందుకు సుఫారి ఇచ్చిన ఘటన తీవ్ర చర్చనీయాంశమైంది. గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు సంబంధించి ప్రత్యర్థులను అడ్డు తొలగించుకునేందుకు కూడా సుఫారీ గ్యాంగులను రంగంలోకి దింపినట్లు కొన్ని ఆధారాలు గతంలో లభ్యమయ్యాయి. ఖమ్మంలో కొంతమంది యువకులు కేవలం ఘర్షణలపై ఆధారపడి జీవిస్తుండగా ఇదే సమయంలో కొంత మంది వైట్ కాలర్ నేతలు సమస్యలపై ఆధారపడి రాజకీయాలు చేయడమే కాకుండా ధనార్జన చేస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. -ప్రజాపక్షం/ఖమ్మం

2 లో

## సమానత్వానికి కృషి చేసిన
# మహనీయుడు అంబేడ్కర్



-నవ భారత వికాసానికి బాటలు వేసిన దార్శనీకుడు
-అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** నవ భారత వికాసానికి బాటలు వేసిన దార్శనీకుడు, సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణ జన్ముడు డా॥ బిఆర్ అంబేడ్కర్ అని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం డా॥ బిఆర్ అంబేడ్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని రఘునాథపాలెం మండలం ఈర్లపుడి గ్రామంలో ఏర్పాటు చేసిన డా॥ బిఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో

మిగతా 2లో..

## మతోన్మాద శక్తుల నుంచి
# రాజ్యాంగాన్ని రక్షించుకుదాం





-కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని
-సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** దేశాన్ని పాలిస్తున్న మతోన్మాద శక్తులతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, ఈ శక్తుల నుంచి రాజ్యాంగాన్ని, దేశాన్ని పరిరక్షుచుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. నవభారత రాజ్యంగా నిర్మాత, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం, పోస్టాఫీసు సెంటర్, బాబు క్యాంపు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తదితర ప్రాంతాల్లో అంబెద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడారు. రాజ్యాంగం ద్వారానే సాంఘిక అసమానతల్ని రూపుమాపాలని అంబేద్కర్ తెలిపాడని, సోషలిజం కోసం ఆయన కలలు కన్నారన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా

మిగతా 2లో..

# పెరుగుతున్న సుఫారి సంస్కృతి..!

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రశాంతతకు నిలయమైన ఖమ్మంలో ప్రత్యర్థులను హతమార్చేందుకు వచ్చిన సుఫారి సంస్కృతి ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. రెండేళ్ల వ్యవధిలో ఇటువంటి ఘటనలు బయటపడి సంచలనం సృష్టిస్తున్నాయి. రెండు రోజుల క్రితం ముదిగొండ మండలం సువర్ణపురంలో తన ప్రియురాలి భర్తను హతమార్చేందుకు సుఫారి ఇచ్చిన ఘటన తీవ్ర చర్చనీయాంశమైంది. గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు సంబంధించి ప్రత్యర్థులను అడ్డు తొలగించుకునేందుకు కూడా సుఫారీ గ్యాంగులను రంగంలోకి దింపినట్లు కొన్ని ఆధారాలు గతంలో లభ్యమయ్యాయి. ఖమ్మంలో కొంతమంది యువకులు కేవలం ఘర్షణలపై ఆధారపడి జీవిస్తుండగా ఇదే సమయంలో కొంత మంది వైట్ కాలర్ నేతలు సమస్యలపై ఆధారపడి రాజకీయాలు చేయడమే కాకుండా ధనార్జన చేస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. యువకులకు ఘర్షణ కావాలి. ఎవరి పక్కనో ఒకరి పక్కన చేరితే కానీ డబ్బులు రాని పరిస్థితి. ఇక వైట్ కాలర్ నేతలకు ఏదో ఒక సమస్యను తీసుకోవడం నయానో భయానో తమకు అనుకూలంగా పరిష్కరించుకోవడం తద్వారా లబ్దిదారుల నుంచి పెద్ద మొత్తంలో ఆశించడం జరుగుతుంది. వీరికి రాజకీయ నాయకుల అండ ఒక వరంగా మారింది. పార్టీలో తమకున్న పలుకుబడిని, నాయకులతో ఉన్న సంబంధాన్ని అధికార యంత్రాంగం ముందు యరగా వేసి పలు సమస్యల్లో తలదూరుస్తున్నారు. ముఖ్యంగా నివాస స్థలాల సమస్య, ఆర్థిక పంచాయతీలు వీరి ఎజెండాలో ఉంటున్నాయి. ఇక యువత కేసులకు వెరవక దాడులకు తెగబడుతున్నారు. ఘటనలను బట్టి ధర మాట్లాడుకుని తమకు అప్పగించిన పనిని గుట్టు చప్పుడు కాకుండా నెరవేరుస్తున్నారు. ఇందుకు ఆయా లీడర్లకు పెద్ద మొత్తంలోనే డబ్బులు ముడుతున్నాయి. ఆర్థిక వ్యవహారాలే ఈ సుఫారి గ్యాంగులు పెచ్చరిల్లడానికి కారణమవుతున్నాయి. ఖమ్మంజిల్లా చరిత్రను ఒక్కసారిగా పరిశీలిస్తే ప్రత్యర్థి పార్టీల మధ్య జరిగిన ఘర్షణలో హత్యలు చోటు చేసుకోగా గడిచిన మూడేళ్లలో జరిగిన హత్యలలో రాజకీయ హత్యలు కేవలం ఐదు శాతానికి మించి లేకపోగా ఆస్తి తగాదాలు, అక్రమ సంబంధాల నేపథ్యంలోనే మిగిలిన హత్యలు జరగడం గమనార్హం. నైతికతకు తిలోదకాలు ఇచ్చి సమాజానికి వెరవక ఇటువంటి హింసా మార్గాన్ని ఎన్నుకుంటున్నారు. ఒకరు డబ్బులు కోసం కన్నతల్లినే హత్యచేసి వేరే వ్యక్తులు నగల కోసం హత్య చేసినట్లుగా కథలల్లే ప్రయత్నం చేసి పోలీసులకు దొరికిపోయారు. భర్తను, పిల్లలను వదిలేసి తన యజమానితో అక్రమ సంబంధం పెట్టుకుని ఖమ్మంలో సహజీవనం చేస్తున్న మహిళ ఆ యజమానిని అడ్డుతొలగించుకునేందుకు హత్య చేసిన ఘటన కొద్దిరోజుల క్రితం ఖమ్మం నగరంలో జరగగా నిందితురాలిని పోలీసులు అరెస్టు చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రత్యర్థులపై పోరాడటం, తమకు చెందాల్సిన దానిని చట్టబద్ధంగా పొందడం అన్న విధానానికి తిలోదకాలు ఇచ్చారు. ఎవరో ఒకరి అండతో ప్రత్యర్థులను అడ్డు తొలగించుకోవడం అవసరమైతే లక్షల రూపాయలు దారపోయడం అన్న ఒక కొత్త విధానం ఇప్పుడు తెరపైకి వచ్చింది. అదే ఇప్పుడు ప్రజలను భయపెడుతుంది. దీనిపైన ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు తమ అనుచరులు తమను ఎలా ఎప్పుడు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు వాడుకుంటున్నారో గమనించాల్సిన అవసరం ఉంది. ప్రశాంతతకు, రాజకీయ నిబద్ధతకు పెట్టింది పేరైనా ఖమ్మంజిల్లాలో ఈ సంస్కృతి ప్రబలడం భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. అధికార యంత్రాంగం ముఖ్యంగా పోలీస్, రెవెన్యూ అధికారులు రాజకీయ నేతల సిఫారసుల విషయంలో ఆచితూచి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. పైరవీలకు తలొగ్గితే బాధితులకు అన్యాయం జరిగే పరిస్థితి ఉంది. గతంలో న్యాయబద్ధమైన సిఫారసులకే రాజకీయ నాయకులు ప్రాధాన్యతనిచ్చేవారు. రాజకీయ నాయకుల్లో ఎక్కువ మంది పైరవీకారులుగా మారిన ప్రస్తుత తరుణంలో ప్రతి సిఫారసును క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఏర్పడింది. ఆర్థిక లేదా లాభాపేక్షతో చేసే పైరవీల పట్ల అప్రమత్తత అవసరం. సుఫారి విషయంలోనూ కఠిన చర్యలు తీసుకుని ప్రశాంత సంస్కృతిని కాపాడాల్సిన అవసరం అందరిపై ఉంది.

# సమానత్వానికి కృషి చేసిన మహనీయుడు అంబేడ్కర్



**(మొదటిపేజీ తరువాయి)**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అంబేడ్కర్ సామాజిక సంస్కర్త, ఆర్థిక వేత్త, రాజకీయ వేత్త, ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాలపై సామాజిక కుల వివక్షతను అంతం చేయడానికి నిరంతరం కృషి చేశారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా అంబేడ్కర్ ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలి న్యాయ మంత్రిగా అంబేడ్కర్ బాధ్యతలు స్వీకరించారని తన పదవి కాలంలో సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. అణగారిన వర్గాల ప్రజలకు విద్య యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారన్నారు. విద్య ఉద్యమించు సంఘటితం అనే నినాదంతో ఆయన ఒక సామాజిక ఉద్యమాన్ని కూడా నడిపించారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అట్టడుగు వర్గాలకు అవకాశాల కోసం అంబేడ్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజీవ్ యువవికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల హక్కుల కోసం అంబేడ్కర్ చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమన్నారు. ఆయన ఆశయాలను సహకారం చేయడానికి అందరూ కృషి చేయాలని మంత్రి తెలిపారు. అనంతరం ఈర్లపుడిలో చేపట్టిన జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, సిపిఐ నాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్‌కె జానిమియా, ఆత్మ కమిటీ ఛైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు వాంకుడోత్ దీప్లా నాయక్, దేవ్ సింగ్, తేజావత్ వెంకన్న, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్





**ప్రజాపక్షం/ఖమ్మం:** భారత రాజ్యాంగ నిర్మాత బడుగు, బలహీన వర్గాలకు ఆదర్శప్రాయుడు అయిన డాక్టర్ బాబాసాహెబ్ 134వ జయంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. వైరా మున్సిపాల్ కార్యాలయం నందు మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో పాత సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆ పార్టీ నాయకులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రంతో పాటు పలువురు నాయకులు నివాళులు అర్పించారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కృష్ణ, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు, వుంద్రు శ్యామ్‌బాబు, లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి అంబేద్కర్‌కి నివాళులు అర్పించారు. బిజెపి ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు మనుబోలు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. బిసి కాలనీలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దార్న రాజశేఖర్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

**సిపిఐ కార్యాలయంలో...**

వైరాలోని సిపిఐ కార్యాలయం నందు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గోపాలరావు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, గారపాటి అశోక్‌తో పాటు రాజు, ఫణితి సురేష్ పాల్గొన్నారు.

# మరణంలోనూ వీడని బంధం..!

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని రామచంద్రాపురం గ్రామంకు చెందిన బూధాటి హనుమరెడ్డి (81), యశోధ (76) లు వృద్ధ దంపతులు వీరికి ఒక కుమారుడు ఉన్నారు. సోమవారం యశోధ ఇంట్లో ప్రమాదవశాత్తు జారి కింద పడటంతో తలకు బలమైన గాయమైంది. దీంతో ఆమె ను ఖమ్మం లోని ఓ ప్రవేట్ హాస్పిటల్ లో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా విషయం తెలుసుకున్న భర్త హనుమరెడ్డి కి గుండెపోటు కు గురైయ్యాడు. కుటుంబ సభ్యులు హస్పిటల్ లో చేర్పించారు. చికిత్స పొందుతూ గంట వ్యవధిలోనే మృతి చెందాడు. ఇన్నాళ్లు పాటు కలిసి ఉన్న దంపతులు ఒకే రోజు ఇరువురు ఓ మృతి చెందటంతో గ్రామంలో విషాయ చాయలు అలుముకున్నాయి. భార్యభర్తలు మరణంలోనూ ఒకటిగా ఉన్నారని, వీరి బంధం వీడదీయని అని పలువురు కొనియాడారు. మృతదేహాలను చూసేందుకు కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున వచ్చారు. భార్య భర్తల అంత్యక్రియలను కన్నీటి వీడ్కోలు మధ్య నిర్వహించారు.

## మతోన్మాద శక్తుల నుంచి
# రాజ్యాంగాన్ని రక్షించుకుదాం



**(మొదటిపేజీ తరువాయి)**

సమాజంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాలకు, మానవ హక్కులకు అంబెద్కర్ దిక్సూచి అంబెద్కర్ అని, ఆయన ఆలోచనా విధానాన్ని అడ్డుకునేందుకు మతోన్మాదులు కుట్ర పన్నుతున్నారని, ముఖ్యంగా దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలు, స్త్రీలకు అంబేద్కర్ హక్కులు సాధించిపెట్టారని, ఐతే వీరికి రాజ్యాధికారం వస్తే మాటలు సాగవని మతోన్మాద భావజాలం కలిగిన వారు అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. బావితరాలకు మార్గదర్శకుడైన అంబేద్కర్ ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని, ఆయన ఆశయాలకు అనుగుణగా కుల వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి.వీరస్వామి, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్ రావు, భూక్య దస్రు, జక్కుల రాములు, భూక్య శ్రీనివాస్, ఎస్‌కె ఫహీమ్, ధనలక్ష్మి, కె.రత్నకుమారి, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిష్టాఫర్, బత్తుల సురేష్, నేరెళ్ల రమేష్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, పి.సత్యనారాయణాచారి, దుర్గ, బండి నర్సింహా, నూనావత్ గోవిందు, జె.గట్టయ్య, మూడు గణేష్, షాహీన్, విజయలక్ష్మి, షమీమ్, ధనలక్ష్మి, మేదిని లక్ష్మి, లక్ష్మీనారాయణ, మాతంగి లింగయ్య, పి.ప్రశాంత్, కృష్ణ, జహీర్, దాట్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :** భారతరాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మలమహానాడు, మాదిగ దండోర, దళిత సంక్షేమ సంఘం, తెలంగాణ మాదిగ దండోరా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు ముద్దా పిచ్చయ్య, గురిజాల వెంటటేశ్వర్లు, అలవాల రాజామాదిగ, అరికెల్ల తిరుపతిరావు, చాట్ల రవికుమార్, వెంకటరెడ్డి, బొలిశెట్టి రంగారావు, మునాఫ్, ఈటే రాజేశ్వరరావు, పెద్దరాజు, ప్రసాద్ రవి, రాంబాబు, లత, వనదాసు, నర్సమ్మ, ముత్యం, సుభాషిని, సమత తదితరులు పాల్గొన్నారు.

**అన్నదానం...**

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మాలమహానాడు ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్‌రాజ్ నేతృత్వంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌వి డా.తెల్లం వెంకట్రావు, ఎంవిఐ వెంకటపుల్లయ్య పాల్గొని అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పాల్‌రాజ్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని అంబేద్కర్ సెంటర్లో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నరేష్, వెంకటేష్, శ్రీను, వంశీ, శివ, పద్మారావు, వీరబాబు, రామకృష్ణ, రాణి, సుహాసిని, సత్యవతి, జయమ్మ, దుర్గా, రాణి, వెంకటమ్మ, శేషమ్మ, జయరాజు, సన్నీ, మున్నా, సందీప్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

**రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో...**

బిజెపి,బిఆర్ఎస్, సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ మేరకు ఆ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కుంజా ధర్మా, మానె రామకృష్ణ, గడ్డం స్వామిలు మాట్లాడుతూ మహనీయుడు మన దేశంలో పుట్టం మన అధృష్టమని చెప్పారు. ఆయన మేధాశక్తిని గుర్తించిన ప్రపంచదేశాలు, ఆయన విగ్రహాలను అయాదేశాల యూనివర్సిటీల్లో పెట్టుకోవడమే కాకుండా ప్రపంచ మేధావి అంబేద్కర్ అంటూ చాటిచెబుతున్నారని అన్నారు. సమానత్వం కోసం పాటుపడిన మహోన్నతశిఖరం అంబేద్కర్ అని చెప్పారు. దేశభవిష్యత్ కోసం అంబేద్కర్ ఆశయాల సాధనం కోసం యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవ భారత నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**-ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి**







**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహనీయుడు, నవ భారత నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ అని అదనపు కలెక్టర్లు డా॥ పి.శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లు తెలిపారు. సోమవారం డా॥ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ సెంటర్‌లో డా॥ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అదనపు కలెక్టర్లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా॥ బిఆర్ అంబేద్కర్ అన్నారు. సమాజంలో అంటరానితనం, బానిసత్వం నిర్మూలనకు, వివక్షపై అలుపెరుగని పోరాటం చేసి అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు, రిజర్వేషన్లు అన్ని వెనకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం అంబేద్కర్ పోరాటమేనని వారు తెలిపారు. ప్రతి రోజు ఆ మహనీయున్ని తలచుకోవాలన్నారు. అంబేద్కర్ చూపిన అడుగు జాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామన్నారు. ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి డా॥ కె. సత్యనారాయణ, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ సుధాకర్, అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, గౌరవ అధ్యక్షులు గురుమూర్తి, నందిపాటి మనోహర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

**-అంబేద్కర్‌కు నివాళులర్పించిన సిపిఐ నేతలు**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** బడుగు, బలహీన వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహనీయుడు డా॥ బిఆర్ అంబేద్కర్ అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. డా॥ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం ఖమ్మం అంబేద్కర్ సెంటర్‌లోని డా॥ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద గొప్ప రాజ్యాంగాన్ని భారతదేశానికి డా॥ బిఆర్ అంబేద్కర్ అందించారన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం దక్కుతుందని అంబేద్కర్ చాటి చెప్పారన్నారు. ఓటు హక్కు, రిజర్వేషన్లకు ఆధ్యుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో అంటరానితనం, బానిసత్వం, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. నేటి యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలను తూచ తప్పకుండా పాటించాలన్నారు. అట్టడుగు వర్గాలను భాగస్వామ్యం చేసి రాజ్యాంగాన్ని దేశానికి అందించారన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే నేడు మనం స్వేచ్ఛను అనుభవిస్తున్నామన్నారు. నేటి పాలకులు రాజ్యాంగబద్ధంగా పాలన సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపాటి రమేష్, ఎస్‌కె జానిమియా, మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, తాటి వెంకటేశ్వరరావు, గాదె లక్ష్మినారాయణ, మేకల శ్రీనివాసరావు, తాటి నిర్మల, యానాలి సాంబశివరెడ్డి, బోడా వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## 17న దండి భాస్కర్ 9వ వర్ధంతి



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఈ నెల 17న సిపిఐ నాయకులు..సీనియర్ జర్నలిస్ట్ దండి భాస్కర్ 9వ వర్ధంతిని నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9గంటలకు ఏదులాపురంలో గల స్మారక స్తూపం వద్ద వేడుకలు జరగుతాయన్నారు. కావున సిపిఐ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## అంబేద్కర్ ఆశయాలను ఆచరణలోకి తీసుకు రావాలి





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** డా॥ బిఆర్ అంబేద్కర్ ఆలోచనలను, ఆశయాలను మనందరం ఆచరణలోకి తీసుకు రావాలని నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎంఎల్‌సి పింగళి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన డా॥ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో ఎంఎల్‌సి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర హస్తకళల ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని అంబేద్కర్ భారతదేశానికి అందించారన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం సాధించవచ్చునని అంబేద్కర్ చాటి చెప్పారన్నారు. డా॥ అంబేద్కర్ ఆలోచనలు, జీవిత విశేషాలపై రిసెర్చ్ జరుగుతుందన్నారు. యువత అంబేద్కర్ జీవిత చరిత్రను క్షుణ్ణంగా, లోతుగా అధ్యయనం చేయాలన్నారు. రాజ్యాంగం అందించిన రిజర్వేషన్ల ద్వారా విద్య, ఉద్యోగ పరంగా కల్పించిన అవకాశాలు భారతదేశాన్ని ఉన్నతంగా నిలిపాయన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, స్వేచ్ఛ, సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, ఉత్సవ కమిటీ కన్వీనర్ సుధాకర్, తూరుగంటి అంజయ్య మాదిగ, మట్టే గురుమూర్తి, నందిపాటి మనోహర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నతుడు అంబేద్కర్



**ప్రజాపక్షం/ఖమ్మం :** సామాజిక న్యాయం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని పలువురు వక్తలు అన్నారు. సోమవారం చింతకాని మండల వ్యాప్తంగా పలు గ్రామల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, అఖిలపక్ష నాయకులు అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయసాధనకు పునరంకితం కావాలని వక్తలు పిలుపునిచ్చారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండల కేంద్రంలో భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు, సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా నాయకులు జాటోతు కృష్ణ, సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్, పలు పార్టీలకు చెందిన రాజకీయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన అధికారులను సస్పెండ్ చేయాలని స్మాల్ ఎంటిటైడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (సేవ) అధ్యక్ష, కార్యదర్శులు కొణిదెన మురళి, బి. లక్ష్మారెడ్డి అధికారులను కోరారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల పరిధిలో సర్వే నెం. 138 నుంచి 145, 159, 160లో 55 ఎకరాల భూమిని టిఎన్‌జీవోస్ హౌజింగ్ సొసైటీ 1987లో కొనుగోలు చేసి ప్లాట్లుగా విభజించి ఉద్యోగులకు రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. వాటిలో కొంత భాగాన్ని కొందరు వ్యక్తులు నకిలీ పహాణీలు సృష్టించి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో కొందరు ఉద్యోగుల సహకారంతో అక్రమ పద్ధతిలో 2018 19 సంవత్సరంలో డబుల్ రిజిస్ట్రేషన్లు చేశారని వారు ఆరోపించారు. డబుల్ రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు వాటికి ఖమ్మం కార్పోరేషన్ అధికారులు కూడా నిర్మాణాలకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. నాలుగేళ్లుగా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా ఎటువంటి స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి డబుల్ రిజిస్ట్రేషన్ వ్యవహారం , అక్రమంగా అనుమతులు ఇచ్చిన అధికారులపై విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు. 1987లో ఇంటి నిర్మాణం కోసం స్థలం కొనుగోలు చేసిన కొందరు చిరుద్యోగులు ఇప్పుడు అట్టి స్థలాల్లో ఇండ్లు నిర్మించుకోలేని పరిస్థితి ఉందన్నారు. పదవి విరమణ పొంది ఆర్థికంగా, శారీరకంగా ఇబ్బందులు పడుతున్న వారి పరిస్థితిని అర్థం చేసుకుని న్యాయం చేయాలని వారు కోరారు.

## ఆడపిల్ల పెళ్లికి యూనియన్ ఆర్థికసాయం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మెకానిక్ కుటుంబంలో ఆడపిల్లల పెళ్లికి యూనియన్ తరుపున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ఖమ్మం కార్పోరేషన్ టూ వీలర్ మెకానిక్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వంగాల కొండలరావు తెలిపారు. సోమవారం ఖమ్మం కార్పోరేషన్‌లో టూ వీలర్ మెకానిక్ నారపోగు రవి నాగలక్ష్మి దంపతుల కుమార్తె భార్గవి వివాహ సందర్భంగా యూనియన్ తరుపున రూ. 10వేలను జిల్లా అధ్యక్షులు వంగాల కొండలరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు లక్ష రూపాయలను యూనియన్ తరుపున ఆడపిల్ల పెళ్లికి పెళ్లికానుకగా అందించామన్నారు. యూనియన్‌లో సభ్యత్వం పొందిన మెకానిక్ సోదరులకు యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఆడపిల్ల పెళ్లికి సాయం చేయడంతో పాటు చదువులో రాణిస్తున్న విద్యార్థులకు ప్రోత్సాహకాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మం, మురళి, బుల్లెట్ అన్వర్, నాగేశ్వరరావు, నాగరాజు, మీరా, నరేష్, అబ్బాస్, సుభాని, రామకృష్ణ, పలువురు మెకానిక్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీలో 134వ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పెద్దతండ మున్సిపాలిటీ కార్యాలయం, చిత్రపటానికి నాయుడుపేట సర్కిల్‌లో గల విగ్రహానికి కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏదులాపురంలోని గ్రంథాలయం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే అక్కడి అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలను జరుపుకున్నారు. బారుగూడెంలో మాజీ సర్పంచ్,కాంగ్రెస్ నాయకులు పల్లెర్ల పాండయ్య అక్కడి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్దతండలోని ప్రియదర్శిని కళాశాలలో వేడుకలను నిర్వహించారు. ఆరెంపుల గ్రామంలో గల విగ్రహానికి సిఐటీయూసీ నాయకులు పెరుమాళ్లపల్లి మోహన్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంచాయతీ కార్యాలయలలో సైతం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పలు విద్యా సంస్థల యజమానులు, అంబేద్కరిస్టులు పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యానికి సన్మానం



ప్రజాపక్షం/సత్తుపల్లి: అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన మట్టిలో మాణిక్యం మారోజు తరుణ్ ను అంబేద్కర్ నగర్ వాసులు సోమవారం ఘనంగా సన్మానించారు. పేద కుటుంబంలో పుట్టిన తరుణ్ అహర్నిశలు కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. ఇటీవల జరిగిన యూనియన్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ వ్రాత పరీక్షల్లో, నాలుగు విభాగాలలో ఉత్తీర్ణత సాధించి, ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందాడు. ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైన తరుణ్ ను గ్రామ పెద్దలు, స్నేహితులు అభినందించటమే కాకుండా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కదారి మదీనా, మారోజు నాగేశ్వరరావు, పాలకుర్తి నాగేశ్వరరావు, పాలకుర్తి మని బాబు, వేము సందీప్, కొండ నాగరత్నం, కొత్త లక్ష్మి , రామాల నాగమణి, వాడపల్లి నాగమణి, వాడపల్లి అరుణ, పాలకుర్తి ప్రవీణ్, తాళ్ల నాగేంద్ర, మారోజు మారేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పవనసుత హరిహరాదుల దేవస్థానంలో అన్నదానం

ప్రజాపక్షం/ఖమ్మం : సుజాతనగర్ మండల కేంద్రంలోని నాయకులగూడె లో గల శబరి నగర్ నందు పవనసుత హరిహరాదుల దేవస్థానంలో అయ్యప్ప స్వామి జయం తి మేడవిగా ఉత్సవ పూజ సందర్భంగా భక్తుల సహకారంతో అన్నదానం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో చొప్పకట్ల జనార్ధన్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

## గ్రూప్ వన్ ర్యాంకర్‌కు సన్మానం



ప్రజాపక్షం/ఖమ్మం : తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో వైరాకి చెందిన సంగెపు లక్ష్మీ సాహితి ర్యాంకు సాధించడం జరిగింది. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, శేషగిరిరావు, యామాల గోపాలరావు, చెరుకుమల్లి భాస్కర్‌రావు, మెడికంటి వెంకటరెడ్డి, రాజేశ్వరి, శివ తదితరులు వైరాలోని లక్ష్మీ సాహితి ఇంటికి వెళ్లి ఆమెను శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ యువత పట్టుదలతో చదివితే అనుకున్నది సాధించవచ్చని అన్నారు. ప్రతిఒక్కరూ లక్ష్మీ సాహితిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన సూచించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



ప్రజాపక్షం/ఖమ్మం : భారత రాజ్యాంగ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వైరాలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి సోమవారం పలువురు జర్నలిస్టులు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సూతకాని ప్రేమ్‌చంద్, పులి కృష్ణార్జున్‌రావు, ఏపూరి రాజారావు, ఆదూరి ప్రేమ్, ఆది శ్రీకాంత్, సత్తెనపల్లి లక్ష్మాచారి, మహేష్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి



ప్రజాపక్షం/గుండాల : విద్యతో పాటు యువత క్రీడల్లో రానించాలని ఎస్సై రాజ మౌళి అన్నారు. సోమవారం మండల పరిది లోని దామర్‌తోగు గ్రామంలో యువకులకు వాలీబాల్ క్రీడా సామాగ్రిని అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఉన్న ఊరుకు కన్నవారికి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని యువతకు సూచించారు. తల్లి తండ్రుల ఆశయాలను నెరవేర్చే విదంగా కష్టపడి విద్యను అభ్యసించాలని కోరారు. క్రీడలలో మంచి నైపున్యతను చూపించి ఉన్నత స్థాయికి ఎదిగి మంచిఉద్యాగాలను పొందవచ్చా న్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజాపక్షం/గుండాల : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ అనగారిన వర్గాల హక్కులకోసం అలుపెరుగని పోరాటం చేసిన , ఆర్ధికవేత్త, రాజకీయవేత్త అని కొనియాడారు. కుల మతాలకు అతీతంగా ఆయన చూపిన మార్గాన నడుచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బొమ్మెర్ల రాంబాబు, నగేష్, ఎస్కె ఖదీర్ , షారోజ్, మంగయ్య, కొప్పుల బాబు, రాములు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి





ప్రజాపక్షం/ఖమ్మం : అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషి స్ఫూర్తిదాయకమని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వైరాలో కాంగ్రెస్ ఆఫీస్ నందు అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నేటితరం కొనసాగించాలి. రాజ్యాంగ నిర్మాత కలలు కన్న సమసమాజ స్థాపన దిశగా తెలంగాణ రాష్ట్రంలో పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, శీలం వెంకటనర్సిరెడ్డి, ఫనితి సైదులు, పమ్మి అశోక్, వీరంశెట్టి సీతారాములు, దార్న రాజశేఖర్, జాలాది రామకృష్ణ, బోళ్ల గంగారావు, ఏలూరు నర్సింహారావు, యూత్ కాంగ్రెస్ నాయకుడు గరిడేపల్లి కిషోర్, బిడికె.రత్నం, పల్లపు కొండలు, జవ్వాజి నాగరాజు, కొల్లి రమేష్, కర్నాటి హనుమంతరావు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వివిసి ట్రస్టు ద్వారా విస్తృత సేవలు







ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : వివిసి ట్రస్టు ఆధ్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు అందిస్తున్నట్లు వివిసి గ్రూప్ ఛైర్మన్, యండి వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. వివిసి గ్రూప్ వ్యవస్థాపకులు వంకాయలపాటి వీరయ్య చౌదరి 26వ వర్ధంతిని సోమవారం వివిసి గార్డెన్ నందు ఘనంగా నిర్వహించారు. వీరయ్య చౌదరి వర్ధంతి సందర్భంగా వైరా రోడ్డు వివిసి కాంప్లెక్స్ నందు వివిసి ట్రస్టు ద్వారా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ముస్తఫానగర్‌లో శ్రీదుర్గాభవాని వృద్దుల ఆశ్రమంలో వృద్దులకు నూతన వస్త్రాలు, నిత్యావసర వస్తువులను వివి రాజేంద్రప్రసాద్ అందించారు. లాభేపేక్ష లేకుండా సేవ చేస్తున్న వృద్ధాశ్రమ నిర్వాహకులు నాగయ్యను అభినందించారు. ఈ సందర్బంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వివిసి ట్రస్టు ద్వారా గత కొన్నేళ్లుగా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. మా నాన్న స్థాపించిన వివిసి గ్రూప్ ఇప్పుడు ఖమ్మంలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లో నెంబర్‌వన్‌గా ఉందన్నారు. వివిసి గ్రూప్ ఆధ్వర్యంలో ఖమ్మం ముస్తఫానగర్ నందు ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగుల కొరకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. ఈ సెంటర్‌లో ఉచిత వసతి, భోజనం, శిక్షణతో పాటు సర్టిఫికెట్లు అందజేస్తున్నామన్నారు. మా సంస్థ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. వృద్ధాశ్రమానికి ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు వీరేన్ చౌదరి, విక్రమ్ ఆదిత్య చౌదరి, వివిసి గౌరవ ఛైర్మన్ ద్రౌపతి, సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నవ భారత నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి





ప్రజాపక్షం/ఖమ్మం: మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నవ భారత నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాని కి ముఖ్యఅతిథిగా ఎస్ఐ చంద్రశేఖర్ హాజరయ్యారు. అన్నపురెడ్డిపల్లి ప్రధాన కూడలిలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహం వద్ద జెండాను ఎగురవేసి జయంతి వేడుకలను ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఎస్ఐ చంద్రశేఖర్‌కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. జ్ఞాపికను అందజేశారు. దళిత సంఘ సభ్యులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడలిలో అల్పాహార విందును ఏర్పాటు చేశారు. తదుపరి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పరస వెంకటేశ్వర్లు, బిజెపి మండల అధ్యక్షులు జబ్బూరి రమేష్, తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు పానుగంటి రామారావు, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు భూక్య చెన్నారావు, ఆర్యవైశ్య సంఘం నుండి దాసపాటి రాంబాబు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళుర్పించారు. ఈకార్యక్రమంలో పెద్దలు రుంజా శ్రీను, చల్లా పుల్లయ్య, కల్లోజి నరసింహా, నీలం కాంతయ్య, రుంజా బాలస్వామి, నీలం సురేష్, గోట్రు చిన్ని, కనపర్తి కళాధర్, రుంజా నాగు, లక్ష్మణరావు, రమేష్, మోహన్ వడ్డేపల్లి, బాబు, వెంకటేశ్వర్లు, ఇనపనూరి రాంబాబు, నాగబాబు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజాపక్షం/ఖమ్మం: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని కరకగూడెం మండల కేంద్రంలో ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్, విద్యార్థి విభాగం భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్, రాష్ట్ర నాయకులు జాడి నాగరాజ్ అధ్యక్షత విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్, రాష్ట్ర నాయకులు జాడి నాగరాజ్, రామటెంకి పూర్ణ చంద్రశేఖర్, గోగు వెంకటేశ్వర్లు, రామటెంకి హనుమంతరావు, జాడి సంజీవ, గాంధర్ల సతీష్, జాడి రామనాథం, గోగు సాంబశివరావు, రామటెంకి ఎంకన్న, దళిత సంఘాలు గిరిజన సంఘాలు పార్టీ నాయకులు అందరు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయసాధన కోసం ముందుకు సాగాలి

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య







ప్రజాపక్షం/ఖమ్మం : అంబేద్కర్ ఆశయ సాధన తో యువత ముందుకు సాగాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య పిలుపునిచ్చారు. సోమవారం మణుగూరు సిపిఐ కార్యాలయంలో అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా మహిళా సమైక్య మణుగూరు మండల కార్యదర్శి దుబ్బాక నిర్మల, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా అంబేద్కర్ సెంటర్ చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి, సమితి సింగారంలో పంచాయతీ కార్యాలయం ముందు ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జంగమోహన్‌రావు పూలదండ వేశారు. అనంతరం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మాట్లాడుతూ 1891 మధ్యప్రదేశ్ రాష్ట్రంలో మౌంట్ అనే పట్టణంలో జన్మించి బిఆర్ అంబేద్కర్ చిన్ననాటి నుండే దేశభక్తి అలవర్చుకున్నారనీ, దేశ స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటాలు కొనసాగించారన్నారు. రాజ్యాంగ ఫలాలు రిజర్వేషన్లు అందరికీ అందుతున్నాయని, వాటి మూలంగా ఇవాళ అందరూ ఉన్నత పదవుల్లో, చదువుల్లో కొనసాగుతున్నారని దీనికి అన్నిటికీ కారణం ఆ మహనీయుడేన ని కొనియాడారు. కానీ కొం దరు రాజకీయ నాయకులు, స్వార్థపరులు రాజ్యాంగంలోని కొన్ని చట్టాలను మా ర్చాలని ప్రయత్నం చేస్తున్నారని దీనిని యువత అడ్డుకోవాలని వారూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్ రావు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్, ఏఐటియుసి మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల బిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు తోట రమేష్, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, కొత్తపల్లి సీతారాములు, మహిళా సమైక్య మండల కార్యదర్శి దుబ్బాక నిర్మల, దుబ్బాక ప్రమీల, కోడిమల్ల సుజాత, నాయకులు మంగి వీరయ్య, చింతల దశరథం, ఆధర్ల రాములు, కన్నెబోయిన ప్రసాద్, బోశెట్టి సంపత్ , పులిగల రమేష్, జక్కుల రాజబాబు, మంద కోటి, కనితి సత్యనారాయణ, దండగల బాబు, చిక్కుల శివ, దొండేటి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు దేశానికే ఆదర్శం : పాయం



ప్రజాపక్షం/ఖమ్మం : భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని మణుగూరులో సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాజకీయ పార్టీలు, కుల,మతాలకు అతీతంగా అందరూ కలిసి ఒకే వేదికగా నిలిచి అంబేద్కర్ సెంటర్ నుంచి సురక్షా బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీ విజయవంతం అయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ జయంతి వేడుకను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ప్రకారమే దేశంలో పాలన కొనసాగుతుందన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికై పోరాడి ప్రజలందరికీ ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ సొంతం అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు కమిటీ ప్రధాన కార్యదర్శి బూర్గుల సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు దాసరి వెంకట్, వేర్పుల సురేష్, గౌరవ అధ్యక్షుడు మద్దెల భద్రయ్య, సభ్యులు ఉల్లోజు బాబీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య, అంబేద్కర్ సేవా సమితి గౌరవ అధ్యక్షుడు వేర్పుల రవి కుమార్, గౌరవ సలహాదారుడు దామల్ల వెంకన్న, కోఆర్డినేటర్ బేతం కిరణ్, భద్రాచలం మాల మహానాడు నాయకుడు చెట్టి జశ్వంత్, ఎలక్ట్రికల్ ఏడీఈ ఉమారావు, బీజేపీ మండల నాయకులు పోడియం బాలరాజు, భిక్షపతి, చిర్రా సరస్వతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బద్దం శ్రీనివాస రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సత్యప్రకాశ్ మరియు క్లబ్ సభ్యులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిండిగ వెంకట్ మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు, భరోసా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అమీనుద్దీన్, మాల మహానాడు రాష్ట్ర నాయకుడు పప్పుల జాన్, ఆదివాసీ ఉద్యోగుల సంఘం నాయకులు పోలెబోయిన అనీల్ కుమార్, బీసీ సంఘం నాయకుడు రుద్ర నాగరాజు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్ మరియు క్లబ్ సభ్యులు, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వర రావు, యాదగిరి గౌడ్, కుంట లక్ష్మణ్, ఆవుల నర్సన్న, నాయకులు, సీపీఐ మండల నాయకులు సుధాకర్, కుటుంబరావు, మున్నా లక్ష్మీ కుమారి, బీఎస్పీ మండల బాధ్యుడు పాక వెంకటేశ్వర్లు, నాయకులు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొమ్ము హుస్సేన్, బోయిళ్ళ వెంకటేశ్వర్లు, ఆదివాసీ సంఘాల నాయకులు అలెం కోటి, మున్నూరు కాపు సంఘం మండల నాయకుడు గాండ్ల సురేష్, పద్మశాలి సంఘం నాయకులు, ముస్లీం మైనారిటీ నాయకులు, వడ్డెర సంఘం నాయకులు, గౌడ సంఘం నాయకులు, లంబాడ సంఘం నాయకులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పెంచాలి

ప్రజాపక్షం/కారేపల్లి: రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పెంచాలని సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధరావత్ బద్రునాయక్ అన్నారు. సోమవారం సింగరేణి మండలంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు తేదీని మరో వారం రోజులు, గడువు పెంచాలని, కుల ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లు త్వరగా వచ్చేలాగా చూడాలని కోరారు. దాదాపు పది రోజులైన గానీ ధ్రువీకరణ పత్రం రావడం లేదని, దరఖాస్తులు ఆన్లైన్ చేసుకోవడానికి సర్వర్లు మొరాయించడంతో నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నిటిని దృష్టిలో పెట్టుకొని దరఖాస్తు, గడువు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## రాజ్యాంగాన్ని రక్షించుకోవటమే అంబేద్కర్‌కు ఇచ్చే ఘనమైన నివాళి : దండు



ప్రజాపక్షం/సత్తుపల్లి: భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన లౌకిక రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళని, పార్టీల కతీతంగా ప్రజలందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఏర్పడిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్ళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో విభిన్న జాతులు, కులాలు, మతాలతో భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశమని, ఈ దేశ ప్రజలందరికీ అవసరమైన రాజ్యాంగాన్ని రచించిన మహానుభావుడు డా. అంబేద్కర్ అని, అట్టి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి దేశంలో మనువాదం, మతోన్మాదం. కుల, మతాల పేరుతో పరిపాలన సాగించడానికి రాజ్యాంగ పీఠిక స్థానంలో మనువాదాన్ని పెట్టేందుకు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. బాబాసాహెబ్ రచించిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి, ఆర్ఎస్ఎస్ సంఘ పరివార్ సిద్ధాంతాన్ని అమలు చేస్తూ, గోవల్కర్ సిద్ధాంతాన్ని దేశం అమలు చేయడం కోసం ప్రయత్నం చేస్తున్న బిజెపి విషపూరిత రాజకీయాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఏర్పడిందని పార్టీలకు, కులాలు, మతాలకతీతంగా రానున్న కాలంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకొని ఈ దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్క పౌరుడుపై ఉందని దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ, ఎంఈఓ రాజేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగళ్ల నరసింహారావు, అయినంపూడి శ్రీనివాసరావు, మోరంపూడి పాండు, చల్లగుళ్ళ కృష్ణయ్య, కొచ్చర్ల శ్రీనివాసరావు, పింగళి సామేలు ,శరత్, యోబు, రాజబాబు, ఆదిల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగర్ జ్యోతికి నంది అవార్డు





ప్రజాపక్షం/ఖమ్మం : మణుగూరు మండలానికి చెందిన గాయని జ్యోతికి నంది అవార్డు లభించింది. ఆదివారం విశాఖపట్నంలో నూతన తెలుగు సంవత్సరాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఎఎన్ఎస్ 24 టివి, వేల గొంతుకల వేదిక ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో నంది పురష్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా గాయని జ్యోతి ని శాలువాతో సత్కరించారు. ఎక్కడో మారుమూల గిరిజన ప్రాంతం లో జన్మించి గాయని గా ఎదిగి జీవితం సాగిస్తున్న జ్యోతిని పలువురు అభినందించారు. మంచి గాయనిగా గుర్తింపు పొందుతున్న జ్యోతి రాబోయే రోజుల్లో మంచి పేరు తెచ్చుకుని, మరి కొన్ని అవార్డులు అందుకోవాలని ఆర్గనైజింగ్ కమిటీ వారు అన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజాపక్షం/ఖమ్మం : స్థానిక సారపాక బ్రిలియంట్ విద్యా సంస్థల నందు ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను బ్రిలియంట్ విద్యాసంస్థల నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్ డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యున్నతికై నిరంతరం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి దార్శనికుడు మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీన వర్గాల ప్రజలకు అందినప్పుడే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళులన్నారు. భావిభారత పౌరులైన విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలకై కృషి చేయాలని సమ్మిళిత దేశాన్ని నిర్మించడానికి దోహదపడాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజాపక్షం/కారేపల్లి: సింగరేణి మండల హెడ్ క్వార్టర్‌లో తెలంగాణ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్, లంబాడీ సంస్కృతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో లైవ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ బానోత్ బాలునాయక్, టీజీటీటీఎఫ్ సింగరేణి మండల అధ్యక్షులు, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అజ్మీరా వీరునాయక్, ఎల్ఎస్‌పీఎస్ అధ్యక్షులు భూక్య రామ్‌కోటి, కేలోత్ రాములు నాయక్, బానోత్ రాములు నాయక్, లావుడియా వాగ్య నాయక్, కేలోత్ నరేష్, ఎల్‌హెచ్‌పిఎస్ అధ్యక్షులు ఠాగూర్, మాజీ సర్పంచ్ సంతోష్, బానోత్ శంకర్ నాయక్, ధరావత్ రాంజీనాయక్, మాలోత్ దేవ్‌సింగ్, వాంకుడోత్ రాంబాబు, వాంకుడోత్ గోపాల్ నాయక్, ఎస్టీ సెల్ గుగులోత్ భీముడు, అజ్మీరా బిచ్చ నాయక్, బానోత్ కళ్యాణ్, భూక్య మూతీలాల్, భూక్య శివనాయక్, వాంకుడోత్ కోటేశ్వర రావు, అజ్మీరా వెంకటేష్, కేలోత్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 134వ అంబేద్కర్ జయంతి



ప్రజాపక్షం/ములకలపల్లి:జగన్నాధపురం గ్రామంలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జగన్నాధపురం, అంబేద్కర్ నగర్‌లో అంబేద్కర్ చిత్రపటంలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు తోకల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధ సంఘ నాయకులు, తదితరులు నివాళులర్పించారు.

## పొడియం దినేష్ కుటుంబానికి ఆర్థికసాయం



ప్రజాపక్షం/ములకలపల్లి: పొడియం దినేష్ కుటుంబాని ఉమ్మడి రాష్ట్ర మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు సహచరులు దమ్మపేట మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పరామర్శించారు. ఇటీవల మధ్యకాలంలో ప్రమాదంలో మృతి చెందిన సీతారాంపురం పంచాయితీ ధర్మనగర్‌కు చెందిన పొడియం దినేష్‌కు నలుగురు చిన్నారులు ఉన్నారని తెలుసుకొని, భావోద్వేగానికి లోనైనా పైడి నేడు ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ 10వేల నగదు, 50కిలోల బియ్యం అందజేశారు. స్థానిక నాయకులను ఆ కుటుంబానికి అండగా ఉండవలసిందిగా తెలిపారు. ఈకార్యక్రమంలో రవి, మహిళా మండల అధ్యక్షురాలు, పాత్రికేయ మిత్రులు ఉదయ్ కుమార్, గుంట్రు కృష్ణ యదవ్(కిట్టు), తాటి ప్రవీణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి తడిసిన ధాన్యం..!



-గాలి దుమారానికి పడిపోయిన వరి
-15 రోజులుగా గన్ని బ్యాగులు అందించని అధికారులు
-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు



ప్రజాపక్షం/ఖమ్మం : అకాల వర్షానికి చేతికొచ్చిన ధాన్యం కోతకొచ్చిన వరి పొలాలు నీటి పాలయ్యాయి. ఆరుగాలం పండించి వరి పొలం కోతలు చేసి వచ్చిన ధాన్యాన్ని రోడ్లపై, కల్లాల్లో ఆరబెటాటరు. ఈ క్ర మంలో కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసిపోయాయి. కోతకొచ్చిన వరి పొలం గాలికి క్రిందపడిపోయింది. వడ్లు తడవకుండా కాపాడుకునేందుకు ధాన్యం రాశులను చేసి కొంతవరకు పరదాలు వేసి న ఉపయోగం లేకుండా పోయింది. పరదాలపై నీరు నిల్వడంతో రైతులు ఆ నీటిని బకెట్లతో తొలగించడానికి పడరాని పాట్లు పడ్డారు. ప్రకృతి వైపరీత్యం ఎప్పుడు అన్నదాతలను వెంటాడుతూనే ఉంది. కష్టపడి ఆరుగాలం పంటల సాగు చేస్తే చేతికి వచ్చేసరిక వర్షాల రూపంలో నీటిపాలు కావడం చూసి రైతులు కన్నీరు అవుతున్నారు. ఇలా చేతికి వచ్చిన పంట తడిసిపోతే తెచ్చిన అప్పులు ఎలా తీరుతాయి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల తీరుపై ఆగ్రహం...**

అధికారుల తీరుపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 15 రోజులుగా ధాన్యం రాశులు కల్లాల్లోనే ఉండడంతో అధికారులు బస్తాలు అందించకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు సమయానికి అధికారులు గన్ని బ్యాగ్స్ అందించి ఉంటే ధాన్యం తడిచేవి కావని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తేమశాతం పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇలా తేమశాతం తక్కువగా ఉందని చెప్పడంతో ఆరబోసిన ధాన్యం నీటి పాలవుతున్నాయి. మా బాధ ఎవరికి చెప్పుకోవాలి తేమ కోసం చూస్తే పూర్తిగా నీటిపాలు అయ్యాయని రైతులు ఆగ్రహం చేస్తున్నారు. అధికారులు పూర్తిస్థాయిలో గన్ని బ్యాగులు రైతులకు అందించి ఉంటే ఈ అకాల వర్షానికి ధాన్యం తడిచేది కాదని ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ప్రకృతి వైపరీత్యం రైతుల పాలిట శాపంగా మారింది.

# ప్రియుడిని హత్యచేసిన కేసులో ప్రియురాలి అరెస్ట్

ప్రజాపక్షం/ఖమ్మంక్రైం : ప్రియుడిని హత్యచేసిన కేసులో తప్పించుకు తిరుగుతున్న ప్రియురాలిని అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ తరలించినట్లు ఖానాపురం హవేలి సిఐ భానుప్రకాశ్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా చింతలపూడి మం డలం రాఘవాపురం గ్రామానికి చెందిన మడికంటి లావణ్య కొంత కాలంగా ఖమ్మం నగరంలోని నేతాజి నగర్‌లో నివాసం ఉంటోంది. గతంలో వివాహమై భర్తతో విడిగా ఉంటున్న లావణ్య తొలుత తన తండ్రితో కలిసి సత్తుపల్లిలోని ఒక అపార్ట్‌మెంటులో నివాసం ఉంది. టైలర్‌గా జీవనం సాగిస్తున్న ఆమెకు స్థానికంగా ఉండే కొసనా రవిప్ర సాద్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పాడి అది వివాహేతర సంబంధానికి దారితీసింది. ఏడాది క్రితం లావణ్య తండ్రి అనారోగ్యంతో మరణించ డంతో రవిప్రసాద్, లావణ్యలు స్థానికంగా మరో ఇంటిని అద్దెకు తీసు కుని కలిసి జీవనం సాగిస్తున్నారు. ఇటీవల సత్తుపల్లి నుంచి ఖమ్మం నగ రంలోని నేతాజీ నగర్‌కు మకాం మార్చి ఓ ఇంటి అద్దెకు తీసుకుని టైల రింగ్ చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇదిలా ఉండగా మద్యానికి బానిసైన రవిప్రసాద్ తరచూ మద్యం సేవించి ఇంటికి వచ్చి లావణ్యతో వివాదాలకు పాల్పడుతుండటంతో వీసుగు చెందిన ఆమె అతని వేధిం పులు తాళలేక హతమార్చాలని తలంచింది. ఏప్రిల్ ఆరవ తేదిన అతిగా మద్యం సేవించి రాత్రి ఇంటికి వచ్చిన రవి ఆమెపై అనుమానంతో వివా దానికి దిగాడు. ఇద్దరు గదిలోకి వెళ్లి ఒకరిపై ఒకరు గొడవపడుతుండగా ఇదే అదునుగా బావించిన లావణ్య మద్యం మత్తులో ఉన్న రవిని వంటిపై ఉన్న బనీన్‌తో గొంతు నులిమి కళ్లతో తంతూ అతనిని కిందప డవేసింది. దీంతో రవి తలకు బలమైన గాయమై మృతిచెందాడు. విష యం తెలుసుకున్న ఖానాపురం హవేలీ పోలీసులు ఘటనాస్థలానికి చేరు కుని స్థానికులను విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించా రు. లావణ్య పరారీలో ఉండటంతో ఆమె కోసం గాలిస్తున్న పోలీసులకు ఆదివారం ఆమెను నేతాజీ నగర్‌లో అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ భానుప్రకాశ్ తెలిపారు.

# ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



ప్రజాపక్షం/ఖమ్మం : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా సోమ వారం సుజాతనగర్ మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి కార్యక్ర మాన్ని అంబేద్కర్ నగర్ వాసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్ అధ్యక్షతన జరిగిన వేడుకలకు సుజాతనగర్ ఎస్సై మాలోత్ రమాదేవి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళి అర్పించారు. అలాగే కార్యక్రమానికి హాజరైన వివిధ పార్టీల నాయకులు, అంబేద్కర్ వాదులు, ప్రజాసంఘాల బాధ్యులు విగ్ర హానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల బాధ్యులు అంబేద్కర్ వాదులు పాల్గొని అంబేద్కర్ గొప్పతనాన్ని వివరిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, చింతలపూడి రాజశేఖర్, ఆబిద్, చిమట నాగేశ్వ రరావు ,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కున్సోత్ ధర్మ ,వీర్ల రమేష్, గండమాల భాస్కర్, చింతలపూడి సాయి ,చింతలపూడి కృష్ణ, శ్రీకాంత్, పుల్లయ్య, ప్రసాద్, నర్రా రామకృష్ణ ,శ్రీనివాసరావు, కృష్ణ, జలగం యువసేన నాయకులు చింతలపూడి జగన్, గూని భద్రరావు, సయ్యద్ యాకూబ్ అలీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తుల వీరయ్య, సిపిఐ పార్టీ నాయ కులు బొడ్డు కేశవరావు, వీర్ల మల్లేష్, వీర్ల దుర్గాప్రసాద్, ముక్కెర మురళి, కోమారి కృష్ణ , బిజెపి పార్టీ నాయకులు ఆకుల నాగేశ్వరరావు, బీసీ సంఘం నాయకులు పసుపులేటి వీరబాబు, సైదుబాబు, ప్రెస్ క్లబ్ సభ్యులు మేర మహేష్, కనక మౌలాలి, కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ మీరాబీ, గుండేటి వెంకట రాములు, కత్తి వెంకన్న, కత్తి బాలకృష్ణ, కేసు పాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఎస్సి హాస్టల్ (బి) అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజాపక్షం/ఖమ్మం టౌన్ : ఖమ్మం నగరంలోని ఎస్సి బాలుర హాస్టల్ (బి) నందు హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మంజిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అంబేద్కర్ స్ఫూర్తితో విద్యార్థులు చదువు కొనసాగించాలన్నారు. భవిష్యత్తులో గొప్ప పౌరులుగా ఎదగాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో నాల్గవ తరగతి సిబ్బంది నరేష్, వెంకన్న, విజయ్, మహేష్ తది తరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పొడిగించాలి

ప్రజాపక్షం/నేలకొండపల్లి : రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తు చేసుకునే గడువును పొడి గించాలని ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి పేర్కొ న్నారు. సోమవారం నేలకొండపల్లి మండలం లోని కర్నాటి కృష్ణయ్య భవనం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆన్ లైన్ తలెత్తిన సాంకేతిక సమస్యల వల్ల అర్హు లైన అనేకమంది రేషన్ కార్డు లో పేరు లేక కుల, నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పొంద లేకపోయారని తెలిపారు. నిరుపేదలైన యువకులు దరఖాస్తు చేసుకోలేక సతమతమవుతున్నా రని పేర్కొన్నారు. వీరికి అవకాశం కల్పించడానికి మరోసారి దరఖాస్తు చేసుకునే గడువును పొడి గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ మండల కార్య దర్శి పాలపాటి అశోక్, ఉపాధ్యక్షుడు ఆలేటి మహేష్, నాయకులు బాలిన కృష్ణంరాజు, పెద్దపాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరణ



ప్రజాపక్షం/నేలకొండపల్లి : స్థానిక తహశీల్దార్ గా వి.వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీక రించారు. ప్రస్తుతం ఇక్కడ పని చేసిన తహశీల్దార్ మానిక్యరావు ను కలెక్టర్ కార్యాలయం కు ఆటాచ్ చేసిన విషయం విధితమే. అదే కలెక్టర్ కార్యాలయంలో ధరణి విభాగంలో సూపరిం డెంట్ గా పని చేస్తున్న వి.వెంకటేశ్వర్లు ను నేల కొండపల్లి తహశీల్దార్ గా బదిలీ చేయటంతో ఆయన ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వెళ్తున్న మానిక్యరావు నుంచి చార్జీ తీసుకు న్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు అలస్యం మధుసూదన్ రావు, బీ.రవి, రియల్టర్ల సంఘం నాయకులు గుండా బ్రహ్మం. జోగుపర్తి శ్రీనివాసరావు, అనంతు శేషగిరి, చిట్టింశెట్టి వెంకటేష్, షేంషేర్, గోవింద్ తదితరులు నూతన తహశీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

## ప్రతీ దరఖాస్తు కార్యాలయంలో అందించాలి



ప్రజాపక్షం/నేలకొండపల్లి : రాజీవ్ యువ వికాసం పథకం కు సంబంధించిన ప్రతీ దరఖాస్తు ను మండల పరిషత్ కార్యాల యంలో సమర్పించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లో సోమ వారం పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకున్న ప్రతీ దరఖాస్తుదారుడు జిరాక్స్ పత్రాలను కార్యాలయంలో అందించే బాధ్యత ను కార్యదర్శులు తీసుకోవాలని సూచించారు. గ్రామాల వారీగా దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు. పత్రాలు తప్పులు లేకుండా క్షణ్ణంగా పరిశీలించి ఆన్లైన్ లో నమోదు చేయించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ. పంచాయతీ కార్యదర్శులు బైరం దినేష్ కుమార్, శ్రీనివాస్, బి.రవి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



ప్రజాపక్షం/ఖమ్మం టౌన్ : రాజ్యాంగ పరిర క్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా పార్లమెంటు సభ్యులు రఘురాంరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా అంబేద్కర్ ఆశయ సాధనకు, రాజ్యాంగ పరిరక్షణకు కేవలం కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాతను కించపరిచారన్నారు. భారతదేశంలో గొప్ప ప్రజాస్వామ్యం, గణతంత్ర లౌకిక రాజ్యాంగా మన దేశం వికసించడంలో అంబేద్కర్ కృషి ఎనలేనిదన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపు మాపాలని కుట్రలు పన్నుతున్న బిజెపి ప్రభు త్వాన్ని ఎండగట్టాలన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మహనీయుల బాటలో పయనించడమే వారికిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, కొప్పుల చంద్రశేఖర్, దొబ్బల సౌజన్య, మహ్మద్ హుస్సేన్, మొక్కా శేఖర్, జి. వెంకన్న, బాలగంగాధర్ తిలక్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజాపక్షం/ఖమ్మం : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా డిఈఈ బండి శ్రీని వాసరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైరా సబ్ డివిజన్ ఏడిఏ కిరణ్‌కుమార్, వైరా టౌన్ సెక్షన్ ఏఈ పచ్చిగళ్ళ సుందర్‌కుమార్, వైరా టౌన్ రూరల్ సెక్షన్ ఏఈ వెంకటసాయి, వైరా టౌన్ లైన్‌మెన్ కర్లకంటి శ్రీనివాసరావు, ఫోర్‌మెన్ సేతురాం, లైన్ ఇన్స్‌పెక్టర్ నెహ్రూ, ఓబుల్ గోపాల్‌రెడ్డి, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్




**- జిల్లా వ్యాప్తంగా డా.బిఆర్ అంబేద్కర్ జయంతి**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బిఆర్ అంబేద్కర్ అని ఎస్‌పి రోహిత్ రాజ్ అన్నారు. అంబేద్కర్134 జయంతిని పురస్కరించుకుని కొత్తగూడెం ఎస్‌పి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. బాల్యం నుండే కులవ్యవస్థను ఎదుర్కుంటూనే ఉన్నత విద్యను అభ్యశించి ప్రముఖ భారతీయ న్యాయవాధిగా ఆర్థి, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా అంటరాని తనం నిర్మూలన కుఎంతగానో కృషి చేశారని చెప్పారు. నేటి యువత ఆ మహనీయున్ని ఆదర్శంగా తీసుకుని సమానత్వం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడె ం డిఎస్‌పి రెహమాన్‌తో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఐటిడిఏలో...**

బాబా సాహేబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఐటిడిఏ పిఓ ఆయన చిత్రపటానికి పూలమాలుల వేసి నివాళ్లర్పించారు. భారతరాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ ప్రపంచ మేధావి అని కొనియాడారు. అంతా సమానంగా ఉండాలని అంటరాని తనం కోసం నిరంతరం పోరాటాలు చేశారని చెప్పారు. 11 నెలల 18 రోజుల పాటు క్షమించి భారతరాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడన్నారు. ఆయన మన దేశంలో జన్మించిడం మన అదృష్టమని, ఆయన స్పూర్తితో అంతా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా జిల్లా గ్రంధాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంధపాలకురాలు మణిమృదుల అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేశారు. భారతరాజ్యాం రక్షణ వేధిక నాయకులు మల్లెల రామనాధం అంబేద్కర్ గొప్పదనం గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో శంకర్, రమష్, అఖిల్, నాగదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## చర్లలో అంబేద్కర్ జయంతి




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** సిపిఐ ఆధ్వర్యంలో చర్ల మండల కేంద్రంలో భారతరాజ్యంగ రూపశిల్పి అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ మాట్లాడుతూ సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాటాలు చేశారన్నారు. మతం మనిషి కోసం, మనిషి మతం కోసం కాదని చెప్పిన గొప్ప సంఘ సంస్కర్తని చెప్పారు. అంబేద్కర్ అశాయల సాధనం కోసం అంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నూప పోతయ్య, మునేశ్వరరావు, మహేశ్వరరావు, రమణ, రాజు, కూసం తేజ, నర్సింహారావు, ఆదినారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ సీనియర్ నాయకుడు బుచ్చయ్య మృతి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండల లోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు బాలిన బుచ్చయ్య (90) సోమవారం ఉదయం ఆనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ సీనియర్ నాయకులు బాలిన పెద్ద నారాయణ, కనకబండి సీతారాములు,బాలిన చిన్న నారాయ ణ. బుచ్చయ్య భౌతికకాయాన్ని కి అరుణ పతాకాన్ని కప్పి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు అయన పార్టీ కి చేసిన సెలవులను గుర్తు చేసుకున్నారు. ఎర్ర జెండా వీరాభిమాని అయిన బాలిన బుచ్చయ్య మృతి బాధాకరమని అన్నారు.నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపిటిసి బోల్లం రామారావు, ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మల్లేబోయిన ఉపేందర్, సిపిఐ గ్రామ శాఖ సహాయ కార్యదర్శి చుట్టూ వెంకన్న, గ్రామ సిపిఐ నాయకులు ముత్యాల వేంకటేశ్వర్లు, బాలిన అప్పారావు,చల్లా అప్పయ్య,బాలేబోయిన వేంకటేశ్వర్లు, చిలివేరు రేణుబాబు, బోమ్మ అంతయ్య,బోల్లం సత్యనారాయణ, బాలిన పాపారావు,ఆలేటి కాంతారావు, బాలిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మ్యూజియంను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** సందర్శకులు ఎక్కువగా వస్తున్నందున గిరిజన మ్యూజియాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ కళాకండాలను అందరూ విక్షించి వాటి గురించి తెలుసునే విధంగా చూడాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియాన్ని ఆయన సందర్శించారు. అక్కడ ఉన్న గిరిజన సంస్కృతి రంగుల చిత్రాలను ఆయన పరిశీలించారు. అకాల వర్షాలు పడుతున్నందున సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్నందున అంతా లైట్లను ముట్టుకోకుండా చూడాలని, ప్రత్యేక టిక్కెట్ కౌంటర్లు పెట్టాలని, గిరిజన వంటకాలు ఆస్వాదించేందుకు సందర్శకులు వచ్చినప్పుడు తాజా వంటకాలు మాత్రమే అందించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అధిక ధరలకు అమ్మకాలు చేయవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏపిఓ జనరల్ డేవిడ్ రాజ ఇటి హరీష్, డిఎస్ఓ ప్రభాకరావు రావు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాతికి న్యాయం నేర్పిన మహానేత అంబేద్కర్



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** అంబేద్కర్ ఆలోచనలు, ఉధ్యమాలు ఇప్పటికీ మార్గదర్శకమే అని, జాతికి న్యాయం నేర్పిన మహానేత అని ఎంఎల్ఏ డా.బిఆర్ అంబేద్కర్ అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ సెంటర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ పౌరుని నైతికాభివృద్ధి నిజమైన దేశాభివృద్దిని అని చాటిన మహామేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి అనే అన్నారు. అంటరాని తనం అశ్పృశ్యత నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి అని చెప్పారు. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్పూర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన గొప్ప శిఖరం, భారతరత్న అంబేద్కర అన్నారు. నేటి తరానికి ఆయన అశయాలు, సేవలు స్పూర్తి దాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సేవా సంస్థలు, మండల నాయకులు ,కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ రింగ్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పలు రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఆధ్వర్యంలో ఏఐసిసి పిలుపు పేరుకు సత్తుపల్లి పట్టణంలో జై బాపు, జై భీమ్ ,జై సంవిధాన్ ర్యాలీని పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబెద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడమంటే యావత్ దేశాన్ని అవమానపరిచినట్లేనన్నారు. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ, రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, ఎన్.ఎస్.యూ.ఐ నియోజకవర్గ అధ్యక్షుడు సందీప్ గౌడ్, మానుకోట ప్రసాద్, జీవన్, మట్టా చెన్నారావు, సుఖబోగి రాము, ఐ.శ్రీను, నాగుల్ మీరా దితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్.బీ.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం వాడ, వాడన ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలలో చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కర్నాటి కృష్ణయ్య నగర్ లో జరిగిన కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు దాసరి స్వామినాధం, గుడిమెట్ల శ్రీనివాస్ రావు, బుడుగు మాధవరావు. కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, గుండా బ్రహ్మం, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకలలో నాగుబండి శ్రీనివాస రావు, వున్నం బ్రహ్మయ్య. కమదన ప్రవీణ్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీఓ, తహశీల్దార్ కార్యాలయాలలో జయంతి వేడుకలు నిర్వహించారు. మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా చేపట్టారు. భైరవునిపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు బైక్ ర్యాలీ నిర్వహించి. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుద్ధిష్ట్ సొసైటీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పెద్దపాక వెంకట్, అంబేద్కర్ ఐడియాలజిస్ట్ పెద్దపాక వెంకటేశ్వరరావు, అంబేద్కర్ యూత్ సభ్యులు, కుక్కల నవీన్, పెద్దపాక నాగభూషణం, కుక్కల శ్రీనివాస్, మాతంగి రమేష్, పెద్దపాక శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి



**ప్రజాపక్షం/ఖమ్మం :** భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పాత సారపాకలోని అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, బిఆర్‌టియు యూనియన్ ప్రెసిడెంట్ సాని కొమ్ము శంకర్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా గోపిరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోనే అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని అందించినటువంటి మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని, అంబేద్కర్ ఏ ఒక్క వారి కాదని ప్రతి ఒక్కరూ కొలుచుకోదగ్గ వ్యక్తి అని అన్నారు. అంతే కాకుండా ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం అందించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బిట్రా సాయి బాబా, కోడి రెక్కల రంజిత్, వలదా సాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక ప్రమాదాల పట్ల అవగాహన గోడ పత్రిక ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ఖమ్మం:** తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవ ల శాఖ వైరా నందు అగ్ని నివారణ పట్ల అవగాహన కొరకు అగ్నిమాపక వారోత్సవాలు సంబంధించి వైరా సిపి కార్యాలయం నందు ఏసిపి రెహ్మాన్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఏప్రిల్ 14 నుండి ఏప్రిల్ 20 వరకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో వైరా అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు, వై.వీరభద్రం, పెర్మాన్, సురేష్‌కుమార్, ఎన్.గోపాలరావు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

**-మాజీ మంత్రి పువ్వాడ**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఖమ్మం నియోజక వర్గంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పర్యటించారు. అంబేడ్కర్ 134వ జయంతి సందర్భంగా జెడ్పి సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. గణేశ్వరం గ్రామంలో ఓ వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన పద్మశ్రీ వనజీవి రామయ్యకు నివాళులర్పించారు. వారి స్వగృహంకు వెళ్లి ఆయన చిత్ర పటానికి అజయ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నగర



అధ్యక్షులు పగడాల నాగరాజు, మండల అధ్యక్షులు వీరునాయక్, డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి, పలువురు కార్పొరేటర్లు, మాజీ సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్న వర్గాల అభ్యున్నతికి పోరాడిన మహనీయులు ధన్యులు

**-జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఏలూరి**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** జీవితకాలం నిమ్న వర్గాల అభ్యున్నతికి పోరాడిన మహనీయులు ధన్యులని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు, జేఏసి కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతితో పాటు సమాజ శ్రేయస్సుకు కృషి చేశారని ఆయన తెలిపారు. బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని రాపల్లి గ్రామంలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏలూరి శ్రీనివాసరావు, ప్రముఖ అభ్యుదయ వాది, అధ్యాపకులు గోపితో కలిసి ఆవిష్కరించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోదుగు రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో ఏలూరి మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధన కోసం పునరంకితం కావాలన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కొరవడుతున్న నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. విద్యే ఆర్థిక స్థితిని మార్చగలదని విద్యార్జనపై దృష్టి సారించాలన్నారు. అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ వ్యక్తులు సైతం విద్యా ప్రాధాన్యత గురించి వివరించడంతో పాటు



విద్యా అభివృద్ధి, సామాజిక చైతన్యానికి కృషి చేశారని ఆయన తెలిపారు. రాపల్లి గ్రామంలో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం అందుకు తనను ఆహ్వానించడం సంతోషంగా ఉందని శ్రీనివాసరావు తెలిపారు. గ్రామ యువకులకు అన్ని విధాలుగా సలహాలు, సూచనలు ఇస్తూ అండగా నిలబడతామని ఏలూరి హామీ ఇచ్చారు. అతిథులకు రాపల్లి యువశక్తి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. మేళతాళాలతో కాలనీలో భారీ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నంద్రు గోపి, బోనకల్ ఎస్ఐ మధుబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, సిపిఐ నాయకులు తోట రామాంజనేయులు, ఏనుగు గాంధీ, కాంగ్రెస్ నాయకులు తోట చలపతిరావు, సిపిఎం నాయకులు గంగదేవుల నర్సింహారావు, నల్లమల నాగేశ్వరరావు, దేవాలయ కమిటీ ఛైర్మన్ మందడపు చంద్రశేఖర్‌రావు, గ్రామానికి చెందిన మందడపు స్టాలిన్, మోదుగు పుల్లారావు, మాజీ సర్పంచ్ మోదుగు వెంకటేశ్వర్లు, యువశక్తి యూత్ బాధ్యులు మోదుగు తిరపతిరావు, శివకృష్ణ, బి. అత్యరావు, మోదుగు మోహన్‌రావు, చిన్ని కృష్ణ, మోదుగు శ్రీకృష్ణ, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి ప్రదాత అంబేడ్కర్

**ప్రజాపక్షం/ఖమ్మం :** భారతదేశ అభివృద్ధి ప్రధాత అంబేడ్కర్ అని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాడిన ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు విజ్ఞప్తి చేశారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సిపిఐ ఆధ్వర్యంలో కొణిజర్లలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యర్రా బాబు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న అంబేడ్కర్ రాజ్యాంగ రచనతో ప్రజలందరికీ హక్కులు కల్పించారన్నారు. కుల నిర్మూలన, అణగారిన వర్గాల అభ్యున్నతి, సమానత్వం, సామాజిక న్యాయం కోసం తుది శ్వాస వరకు అంబేడ్కర్ కృషి చేశారన్నారు. ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమైన భారత రాజ్యాంగానికి బిజెపి తూట్లు పోడుస్తుందనిఆయన ఆరోపించారు. లౌకికవాదం, ఆర్థిక సమానత్వం అనే అంశాలను దూరం చేసేందుకు బిజెపి యత్నిస్తుందన్నారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు పోరాడటమే ఆయనకు



ఇచ్చే నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు స్వర్ణ రమేష్, బండారు పుల్లయ్య, శ్రీను, సోమయ్య, తోటపల్లి సీతారాములు, ఎండి ఖాదర్, వెంకయ్య, అడపా బాబు, కొమ్మినేని గోపాలరావు, ప్రసాద్, రాంబాబు, రమేష్, సిపిఐ (ఎంఎల్) మండల నాయకులు చింతల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలతో మంత్రి తుమ్మల ముచ్చట

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఉపాధి కూలీలతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముచ్చటించారు. సోమవారం రఘునాథపాలెం మండలంలో పర్యటించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చింతగుర్తి గ్రామం వద్ద పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముచ్చటించారు. వారితో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు, గ్రామానికి ఉపయోగపడేవిధంగా ఉపాధి పనులు చేపట్టాలన్నారు.



## రాజ్యాంగ రక్షణే అంబేడ్కర్‌కు సరైన నివాళి



**ప్రజాపక్షం/ఖమ్మం :** భారతదేశ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడమే అంబేడ్కర్‌కు ఇచ్చే సరైన నివాళి అని సిపిఐ జిల్లా సమితి సభ్యులు నూనె శశిధర్ తెలిపారు. భారతదేశ రాజ్యాంగాన్ని మార్చే యత్నంలో బిజెపి లౌకికవాదానికి తూట్లు పొడుస్తుందన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఖమ్మం త్రీటౌన్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి సిపిఐ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ విభిన్న సంస్కృతుల మతాల, ఆచరాల సమ్మేళనమే భారతదేశమని కులాలు, జాతులు, మతాలు కలిగి భిన్నత్వంలో ఏకత్వం సాధించిన దేశంలో ఒక మతానికి బిజెపి సానుకూలంగా వ్యవహరించడం మైనార్టీ, మెజార్టీ ప్రాతిపదికన నిర్ణయాలు చేయడం దురదృష్టకరమన్నారు. బిజెపి మతోన్మాద చర్యలను అడ్డుకునేందుకు కమ్యూనిస్టులు, అంబేడ్కర్ వాదులు కలిసి పోరాటాలకు సిద్ధం కావాలని శశిధర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ సిపిఐ నాయకులు రవీందర్, కొప్పుల రాము, మధు, ఎల్లయ్య, అశోక్, వీరస్వామి, సురేష్, రామారావు, లారెన్స్, కోడిరెక్కల శ్రీను పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో భవన నిర్మాణ కార్మిక మహాసభలు

**ప్రజాపక్షం/ఖమ్మం :** తెలంగాణ భవన నిర్మాణ సంఘం (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర మహాసభలు ఈనెల 21, 22 తేదీల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరుగుతాయని తెలంగాణ భవన నిర్మాణ సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గాదె లక్ష్మి నారాయణ తెలిపారు. సంక్షేమ బోర్డు ద్వారా డబ్బుల బదలాయింపు జరగడం లేదని ఆయన ఆరోపించారు. సోమవారం రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ గుర్తించబడిన కార్మిక సంఘాల నుండి బోర్డును ఏర్పాటు చేసి సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గొడ్డుగొర్ల శ్రీను, మూలగుండ్ల గోపీనాథ్, నారపోగు వసంతరావు, పొదిల కొండలు, ఎస్‌కె సైదా తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులపై అసత్య ఆరోపణలు తగవు

**ప్రజాపక్షం/ఖమ్మం :** పోలీసులపై అసత్య ఆరోపణలు తగవని వైరా ఏసిపి రెహ్మాన్ తెలిపారు. పోలీసులకు సహకరించాల్సింది పోయి ఆత్మహత్యల పేరుతో బెదిరింపులకు పాల్పడితే తగిన చర్యలు తప్పవన్నారు. ఏప్రిల్ ఎనిమిదిన కొణిజర్ల మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన ఓర్సు నర్సింహారావు అనే వ్యక్తి ఓ మైనర్ బాలికను కిడ్నాప్ చేశాడని బాలిక తల్లిదండ్రులు కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అప్పటికే సెలవుపై కొణిజర్ల ఎస్ఐ ఉన్నారని సోమవారం విధులకు హాజరు కాగా బాలిక తల్లిదండ్రులు ఎస్ఐను కలిసి జటపిట రవి అనే వ్యక్తికి కిడ్నాప్‌తో సంబంధం ఉందని తన మోటార్ సైకిల్‌ను నిందితునికి ఇచ్చారని తల్లిదండ్రులు ఎస్ఐకి తెలిపారని ఏసిపి రెహ్మాన్ తెలిపారు. ఈ కేసు విచారణకు సంబంధించి జటపిట రవిని పోలీస్ స్టేషన్‌కు రావాలని ఎస్ఐ ఫోన్ ద్వారా కోరగా తనకు సంబంధం లేదంటూ ఫోన్ కట్ చేసి ఆ తర్వాత ఎస్ఐ వేధిస్తున్నాడని అసత్య ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టింగ్ పెట్టాడని ఏసిపి తెలిపారు. ఇటువంటి చర్యలు సరి కాదని పోలీస్ మనోభావాలను దెబ్బతీస్తాయన్నారు. కిడ్నాప్ కేసును పూర్తి స్థాయిలో విచారణ చేస్తామని ఆయన తెలిపారు.

## ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ఖమ్మం :** మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, రాజకీయ కార్యాలయాల్లో వాడ వాడల, పలు కూడలలో భీమ్ రావ్ అంబేద్కర్ 139వ జయంతిని వారి చిత్రపటాలకు విగ్రహాలకు పూలమాలలు వేసి మిఠాయిలు పంపి ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేదల పాలిట ఆశాజ్యోతి, అభాగ్యుల పాలిట భవిష్యత్ కాంతి, అసమానతలనే చీకటిని చీల్చి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగుల వేకువ తెచ్చేందుకు వచ్చిన వేగు చుక్క, కుల, మత, వర్గ, వైషమ్యాలు లేని జాతి కోసం అహర్నిశలు శ్రమించిన దార్శనికుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.

## బిఆర్ఎస్ సభను జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈనెల 27న వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం ఖమ్మం నగరంలో వాల్ రైటింగ్‌ను అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ (టిఆర్ఎస్) ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రజతోత్సవ వేడుకలను ఈనెల 27న ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా వరంగల్‌లో నిర్వహించే సభకు ఖమ్మం నియోజక వర్గం నుంచి అధిక సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు.